క్లుప్తంగా

నేడు సీఆర్ఆర్ సంతాప సభ



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎదులాపురం: దివంగత నేత, మాజీ మంత్రి సి.రాంచంద్రారెడ్డి సంతాప సభను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు నాయకులు గండ్ర సుజాత, నరేష్‌జాదవ్, లక్ష్మారెడ్డి, సాజిద్ ఖాన్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో శనివారం మాట్లాడారు. మావలలోని చిలుకూరి లక్ష్మి గార్డెన్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు సంతాప సభ ఉంటుందని, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏఐసీసీ సభ్యులు మాణిక్ ఠాక్రేతో పాటు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

నేడు అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఎన్నికలు

ఆదిలాబాద్‌రూరల్: అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. అందుకు సంబంధించి అడహక్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్తవుతుందని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దుర్గం శేఖర్ తెలిపారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రఘునాథ్ పవార్, సలహాదారులు గంగారాం బొరేకర్, మాదస్తు మహేందర్ పాల్గొన్నారు.

'అభివృద్ధికి దూరంగా ఆదివాసీ గ్రామాలు'

ఉట్నూర్‌రూరల్: ఆదివాసీ గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని టీపీసీసీ ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ పుర్కబాపురావు అన్నారు. శనివారం ఉట్నూర్ మండలంలోని దొంగచింత, భీంజీగూడ, సోనాపూర్, కుమ్మరికుంట గ్రామాల్లో పర్యటించారు. కోతకు గురైన రోడ్లు, గుంతలను పరిశీలించారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్నా.. ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. నాగాపూర్ సర్పంచ్ సునీల్, తదితరులు ఉన్నారు.

'ఎస్టీ హోదా కల్పించాలి'

ఆదిలాబాద్‌రూరల్: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మాలీలకు ఎస్టీ హోదా కల్పించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి విన్నవించడానికి అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాలీ నేతలు శనివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు విజయ్ వాడగురే, శెండే గంగారాం, నారాయణ శెండే, మేంగాజీ గురునులే, కావుడే తులసీరామ్, కావుడే దత్తు, శివరాం నాగోశే, హుస్సేన్ పెట్కులే, దేవిదాస్ వాడగురే పాల్గొన్నారు.

అనుమతిపై నిషేధం వెనక్కి తీసుకోవాలి

ఎదులాపురం: ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియా, విద్యార్థి, ప్రజా సంఘాలను అనుమతించవద్దనడాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కన్వీనర్ మేస్రం భాస్కర్ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉండే ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని, ఈ క్రమంలో విద్యార్థి, యువజన సంఘాలు విద్యార్థులు పడే గోసను చూడలేక మీడియా సాయంతో కవరేజ్ చేస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నేరడిగొండ: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం రాత్రి బైక్‌పై నుంచి పడి ఒకరికి గాయాలయ్యాయి. మండలంలోని గోండులకంపూర్ గ్రామానికి చెందిన ఆత్రం సుదర్శన్ నేరడిగొండకు వస్తుండగా.. పోలీస్‌స్టేషన్ సమీపంలోని జాతీయ రహదారిపై అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో తలకు గాయాలు కావడంతో 108లో నిర్మల్ ఆసుపత్రికి తరలించారు.

వరద ప్రభావిత ప్రాంతాలు పరిశీలన

నేరడిగొండ: వరద ప్రభావిత ప్రాంతాలను జెడ్పీటీసీ అనిల్ జాదవ్ శనివారం పరిశీలించారు. మండలంలోని కుంటాల(కె) గ్రామంలో గుట్టపై నుంచి రోడ్డుపై జారిపడిన బండరాళ్లను పరిశీలించి తొలగించారు. ఆయన వెంట సర్పంచ్ ఎల్లుల్ల అశోక్, బిక్కు నాయక్, చందర్, బలిరాం, దేవేందర్ రెడ్డి, ఉత్తం రాథోడ్, సురేందర్, శేఖర్, జాదవ్ ఇందల్ పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఇళ్లు కూలిపోయి గాయపడిన బాధితులను జెడ్పీటీసీ అనిల్ జాదవ్ పరామర్శించారు. శనివారం చికిత్స పొందుతున్న గంగుబాయి, స్వరాజ్‌ల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ గోపిచంద్, కృష్ణ, మోహన్, రవి, ఉక్ల, నేరడిగొండ ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్ రెడ్డి ఉన్నారు.



కొట్టుకుపోయిన పంట

కష్టం కన్నీటిపాలు

- రెండుసార్లు ఉధృతంగా ప్రవహించిన చిక్‌మాన్ వాగు
- కొట్టుకుపోయిన పంటలు
- ఆదుకోవాలని రైతుల వేడుకోలు

సిరికొండ: రైతుకు తెలిసింది ఒక్కటే.. భూమిని నమ్ముకొని వ్యవసాయం చేయడం. రాత్రి పగలు పంటను కాపాడుతూ.. చివరికి వచ్చిన ఫలితాన్ని చూసి మురిసిపోవడం. కానీ కాలం కన్నెర్ర చేస్తే రాత్రికి రాత్రే పంటలు నీటిపాలు అయితే రైతు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండడమే. గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.

వారంలో రెండుసార్లు..

భారీ వర్షాలతో వారంలో రెండుసార్లు చిక్‌మాన్ వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగు పరీవాహక ప్రాంతాలు రాంపూర్, సిరికొండ, కొండపూర్, లక్ష్మీపూర్, ధర్మసాగర్ గ్రామాల పంటలు పూర్తిగా వరదల్లో కొట్టుకుపోయాయి. చేలలో రాళ్లు, రాప్పలతో కూడిన ఇసుక మేటలు పేరుకుపోయాయి. పంట నష్టం, ఇసుక మేటలు తొలగించడం రైతులకు ఖర్చుతో కూడుకున్న పని.

వృథాగా వరద.. తీవ్ర నష్టం..

మండల వ్యాప్తంగా ప్రధానంగా చిక్‌మాన్ వాగు 2006లో చిక్‌మాన్ ప్రాజెక్టు నిర్మించారు. ప్రాజెక్టు ద్వారా కేవలం 0.144 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేయగల సామర్థ్యంతో 381 మీటర్ల ఎత్తుతో నిర్మించారు. కానీ ప్రాజెక్టు ఒక్క వర్షంతోనే నిండిపోతుంది. నిండా నీరు చేరి వృథాగా కిందకి వెళ్తోంది. దీంతో సమీపంలోకి పంటలు మునుగుతున్నాయి. ప్రాజెక్టు ఎత్తు పెంచి, గేట్లు ఏర్పాటు చేస్తే వృథా నీటిని అరికట్టవచ్చు.

అతివృష్టి.. లేకపోతే అనావృష్టి..

మండలంలో ఉంటే అతివృష్టి.. లేదంటే అనావృష్టిలా మారింది. రైతులు పరిస్థితి. వర్షాకాలంలో పంటలు ముంపుకు గురైన నష్టపోతే.. రబీలో నీరు లేక అనావృష్టితో రైతులు నష్టపోతున్నారు. అలాగే వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. కేవలం అల్పపీడనంతోనే వర్షాలు కురుస్తున్నాయి. కొట్టుకుపోయిన పంటలను అధికారులు సర్వే చేసి, ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



తీవ్ర నష్టం..

భారీ వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. చిక్‌మాన్ వాగు ప్రవాహంతో పంటలు కొట్టుకుపోయాయి. అధికారులు నష్టపరిహారం అందించాలి. అలాగే చిక్‌మాన్ ప్రాజెక్టు ఎత్తు పెంచి, రైతులకు మేలు చేయాలి.
– బత్తుల అశోక్, రైతు, సిరికొండ

రైతులను ఆదుకోవాలి

ఏడు ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నాను. ఆశాజనకంగా ఉండడంతో సంతోషపడ్డాను. కానీ గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఏడు ఎకరాల పంటను కొట్టుకుపోయింది. దీంతో తీవ్రంగా నష్టపోయా. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలి.
– పోశెట్టి, రైతు, కొండపూర్

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

గుడిహత్నూర్: రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శనివారం మండలంలోని తోషం గ్రామంలో రూ.4.80 లక్షల సీడీఎఫ్ నిధులతో నిర్మించిన సవారీబంగ్లాను ప్రారంభించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్హులకు త్వరలోనే డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందజేస్తామన్నారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సర్పంచ్ దస్రు పటేల్, ఎంపీటీసీ షగీర్ ఖాన్, బీఆర్ఎస్ కన్వీనర్ కరాడ్ బ్రహ్మానంద్, జునుగురు మహేశ్, సిద్ధార్థ ససానే, సంజీవ్, ఫడ్ దీలీప్, రావణ్ ముండే, జలంధర్ పాల్గొన్నారు.



మొక్కుల చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే బాపురావు

రేపటి నుంచి పనులు ప్రారంభం

సిరికొండ: మండలంలోని కొండపూర్ వంతెన తాత్కాలిక పనులు సోమవారం నుంచి ప్రారంభమవుతాయని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు అన్నారు. శనివారం కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా నిధులు మంజూరు చేయాలన్నారు. ఆయన వెంట బీజేపీ మండలాధ్యక్షుడు అమోల్, జెడ్పీటీసీ కుంరం చంద్రకళ, ఎంపీపీ పెందుర్ అమృత్‌రావ్, మాణిక్‌రావు ఉన్నారు.

ప్రత్యేక ప్యాకేజీ అందించాలి

ఎదులాపురం: నష్టపోయిన ప్రజలకు ప్రత్యేక ప్యాకేజీ అందించి ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు జగన్‌సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా కార్యాలయంలో శనివారం మాట్లాడారు. నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. సీఎం కేసీఆర్‌కు బాధితులను పరామర్శించేందుకు తీరిక లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేసి కనీస వేతన చట్టం ప్రకారం రోజు కూలి చెల్లించాలన్నారు. సమావేశంలో నాయకులు నారాయణ, నితిన్, గురుదేవ్‌సింగ్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సినారె జయంతి

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని వినాయక్ చౌక్‌లో గల శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ ప్రముఖ కవి సి.నారాయణ రెడ్డి జయంతిని నిర్వహించారు. తెలంగాణ రచయితల వేదిక ఆదిలాబాద్ శాఖ ఆధ్వర్యంలో పలువురు కవులు, రచయితలు ఆయన వ్యక్తిత్వాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత మురళీధర్, కవులు సామల రాజవర్ధన్, మన్నే ఏలియా, మధుసూదన్ రావు, పాఠశాల హెచ్‌ఎం నర్సింగ్ రావు, ప్రతాప్, అల్లూరి భూమన్న, దేవిదాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ ఖానాపూర్ నియోజకవర్గ కార్యదర్శి సోయం రాందాస్ డిమాండ్ చేశారు. శనివారం కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భగత్‌సింగ్‌నగర్ అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు పెందోర్ అంకుష్, భవాళే కిరణ్, వావల్కర్ శివాజీ, విజయ్, మురారి, కొండిబా, సోయం మాధవ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం..

హోమియోపతి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్‌రూరల్: హోమియోపతి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ అన్నారు. మండలంలోని లింగోజీతండా గ్రామంలో ఆయుష్ ఆరోగ్య దీపికా అనే బుక్‌లెట్ విడుదల చేశారు. అనంతరం హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. వైస్ ఎంపీపీ బాలాజీ, సర్పంచ్ హరినాయక్, వైద్యురాలు దేవరకొండ హర్షిణి, డాక్టర్ నారాయణ, మహేశ్, స్వామి, అజంత్ ఖాన్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

బోథ్: మండల కేంద్రానికి చెందిన స్వయంకృషి రైతు సంఘం సభ్యులు, సర్పంచ్ సురేందర్‌లు ఇటీవల కురిసిన భారీ వర్షానికి నీటిమునిగిన పంటలను శనివారం పరిశీలించారు. సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పంటల సర్వే నిర్వహించి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఉప సర్పంచ్ కట్ట పల్లవి భూమేశ్, వార్డు సభ్యులు వినయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, శేకన్న, రాజారాం, సోమ శంకర్, చాంద్ పాషా, రావుల శంకర్, వాసు, రమణ, గణేశ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని తంతోలి గ్రామానికి చెందిన జ్వాలం రవికి రూ. 60 వేల విలువ చేసే సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును శనివారం ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్ర విజయలక్ష్మి రాజు అందజేశారు. అలాగే ఎంపీపీ గండ్రత్ రమేశ్ యాపల్‌గూడ గ్రామానికి చెందిన వ్యక్తికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని జంబుల్‌ధరి గ్రామంలో కొన్ని ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి. వరద నీరు ఇళ్లలోకి చేరి నిత్యావసర సరుకులు తడిసిపోయాయి. స్మైల్ సొసైటీ ప్రతినిధులు శనివారం గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు కేమ శ్రీకాంత్, విశాల్, నవీన్, సాయి, అశోక్, రాహుల్, సునీల్, కిరణ్ పాల్గొన్నారు.

బాధితుడిని ఆదుకోవాలి

సిరికొండ: మండలంలోని లక్ష్మీపూర్ (కె) గ్రామానికి చెందిన కరాటే కైలాస్ ఇల్లు ఈనెల 27 కూలిపోయి గాయపడిన కుటుంబాన్ని ఐటీడీఏ అధికారులు ఆదుకోవాలని ఆంధ్ ఆదివాసీ సమాజ్ సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖడే విష్ణు డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో పర్యటించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

అదిలాబాద్ రూరల్ ఎస్సైగా ముజాహిద్

అదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్‌రూరల్ ఎస్సైగా సయ్యద్ ముజాహిద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైని సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

వరద బాధితులకు సాయం అందించాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న పాయల్ శంకర్

బేల: భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న బాధితులకు, పంటలు నష్టపోయిన రైతులకు సాయం అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సైద్‌పూర్ రెవెన్యూ గ్రామ శివారుల్లో దెబ్బతిన్న పంటలు, డొన శివారులోని కోతకు గురైన వంతెనను పరిశీలించారు. ఆయన వెంట నాయకులు విఠల్, ముకుంద్‌రావు, శివ, సురేశ్, మహేశ్ ఉన్నారు.

అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలి

బోథ్: అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలని బోథ్ సీఐ భీమేష్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా శనివారం మండలంలోని ధన్నూర్(బి), రఘునాథ్‌పూర్, మందబొగడ గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో వరద సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పులుల సంరక్షణ అందరి బాధ్యత



తాంసి: అవగాహన కల్పిస్తున్న సెక్షన్ అధికారి



బేల: సదల్‌పూర్‌లో

తాంసి: పులుల సంరక్షణ బాధ్యత అందరిదని తాంసి అటవీశాఖ సెక్షన్ అధికారి హైమద్‌ఖాన్ అన్నారు. శనివారం భీంపూర్ మండలంలోని తాంసి(కె), పిప్పల్‌కోటి, గొల్లఘాట్ గ్రామాల్లో పులుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీట్ అధికారి సాయికుమార్, సర్పంచ్‌లు కరీం, గంగయ్య, రవీందర్ పాల్గొన్నారు.

సిరికొండ: పులుల సంరక్షణ అందరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో గణేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పులుల దినోత్సవం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, కస్తూరిబా గాంధీ పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్ఆర్‌వో గిరయ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అమర్‌సింగ్, ఎఫ్ఎస్‌వో వసంత్‌వార్, బీట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

బేల: మండలంలోని సదల్‌పూర్‌లో పులుల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ అధికారి పాండురంగ్, బీట్ అధికారి కలేందర్, సిడాం కుషాల్‌రావు పాల్గొన్నారు.

నేరడిగొండ: వన్యప్రాణుల సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎఫ్ఆర్‌వో గణేశ్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలతో పాటు మండలంలోని కొర్టికల్(కె) బాలుర ఆశ్రమోన్నత పాఠశాల, లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, బుగ్గారం టీడబ్ల్యూఆర్‌జేసీ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

బోథ్: మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో ఫారెస్టు రేంజ్ అధికారి ప్రణయ్ ఆధ్వర్యంలో పులల రక్షణపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఆత్రం సుందర్, వార్డెన్ జైతు, పీఈటీ సురేందర్, బీట్ అధికారి నాగరావ్, జబీర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ప్రకృతి, వన్యప్రాణులను కాపాడుకుందామని ఉట్నూర్ ఎంపీపీ జైవంత్‌రావు అన్నారు. శనివారం ఉట్నూర్, బీర్సాయిపేట రేంజ్ అధికారులు అనిత, గులామొయినొద్దిన్ ఆధ్వర్యంలో ఉట్నూర్ అటవీ శాఖ కార్యాలయం నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. బీర్సాయిపేట ఎంపీటీసీ ఆత్రం లచ్చు పటేల్, దంతన్‌పల్లి ఎంపీటీసీ కొడప అనసూయ భీంరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా అభివృద్ధి

జైనథ్: సీఎం కేసీఆర్ కులమతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో మొత్తం రూ. 9 కోట్లతో సవారీబంగ్లాల కోసం షెడ్డులు నిర్మించామన్నారు. శనివారం మండలంలోని ఫౌజీపూర్‌లో సవారీబంగ్లా షెడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన ఆలయాలు నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. పీరీల పండుగ మత సామరస్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, మద్దుల ఊశన్న, ప్రశాంత్ రెడ్డి, ప్రవీణ్, రాంరెడ్డి, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

తలమడుగు: మత సామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగని బోథ్ ఎమెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శనివారం మండలంలోని కుచులపూర్‌లో నిర్మించిన సవారీబంగ్లా షెడ్డును ప్రారంభించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం మొహర్రం వేడుకల్లో పాల్గొని గ్రామస్తులతో కలిసి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభదేవ్‌రావు, గ్రామస్తులు సదాశివ్, వెంకటేశ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



సవారీబంగ్లా షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామన్న

ఎన్నడూ లేని అభివృద్ధి

ఎదులాపురం: గతంలో ఎన్నడూ లేని అభివృద్ధిని స్వరాష్ట్రంలో సాధించామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం పట్టణంలోని హమాలివాడలో బీటీ రోడ్డు, మార్కెట్‌యార్డు నుంచి తాటిగూడ వరకు రహదారి పనులకు భూమిపూజ చేశారు. అలాగే గాంధీనగర్, హమాలీవాడ, సుభాష్‌నగర్, కోలిపూరలలోని సవారీ బంగ్లా షెడ్లు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, బీఆర్ఎస్ నాయకులు అలాల్ అజయ్, కౌన్సిలర్లు బండారి సతీశ్, అశోక్ స్వామి, పందిరి భూమన్న, కోవ రవి, కొండ గణేశ్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

ఉట్నూర్‌రూరల్: ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే రేఖానాయక్ విఫలమయ్యారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ ఆరోపించారు. శనివారం మండలంలోని చాందూరి గ్రామపంచాయతీ పరిధిలోని రాజులగూడలో పర్యటించారు. దశాబ్దాలుగా ఏజెన్సీ గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. రాజుల గూడ గ్రామానికి రావాలంటే రెండు కిలోమీటర్లు నడవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే రేఖానాయక్ విస్మరించారని మండిపడ్డారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ఖయ్యూం, షేక్ సలీం, తుల్సీరాం, మారుతి, మాన్కు, మెస్రం భీం, సుభాష్, శ్రీనివాస్, అనిల్, పరమేశ్వర్ పాల్గొన్నారు.



బురదలో నడుచుకుంటూ వెళ్తున్న భొజ్జు పటేల్

ఘనంగా మొహర్రం వేడుకలు

ఇచ్చోడ: మండలంలో శనివారం మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు, కోకస్‌మాన్నూర్, అడేగామ(కె), కామగిరి, బోరిగామ, సిరిచెల్మ, కేశవపట్నం గ్రామాల్లో పీరీలను ఊరేగించారు. భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

బోథ్: మండల కేంద్రంతో పాటు, కౌఠ, సొనాల, పొచ్చరతో పలు గ్రామాల్లో పీరీను ఊరేగించారు. కులమతాలకు అతీతంగా పండుగను జరుపుకున్నారు.

నేరడిగొండ: నేరడిగొండ మండల కేంద్రంతో పాటు వడూర్, కుమారి, తేజపూర్, కుంటాల(కె), లింగట్ల, బుగ్గారం(బి) గ్రామాల్లో పీరీలను ఊరేగించారు. గుండం ఆటలాడుతూ భక్తిని చాటారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

తాంసి: మత సామరస్యానికి ప్రతీక మొహర్రం అని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తాంసి, భీంపూర్ మండలాల్లోని గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. కరంజి(టి)లో సవారీబంగ్లా షెడ్డును డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి ప్రారంభించారు.



నేరడిగొండ: కుమారిలో ఊరేగిస్తున్న భక్తులు

సిరికొండ: మండల కేంద్రంలో శనివారం మొహర్రం పండుగను ఘనంగా నిర్వహించారు. పీరీలను గ్రామాల్లో ఊరేగించారు. యువకుల వేషధారణ ఆకట్టుకుంది.

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి గ్రామ శివారులోని సాదుల్లాబాబా దర్గాలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చప్పుచప్పుళ్ల మధ్య పీరీలను ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.




ఇచ్చోడ: పీరీలను ఊరేగిస్తున్న ప్రజలు



ఆదిలాబాద్‌రూరల్: అంకోలిలో..

'రాజకీయ లబ్ధి కోసమే ఎంపీ కుట్రలు'

నేరడిగొండ: రాజకీయ లబ్ధి కోసమే ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు కుట్రలు చేస్తున్నారని గిరిజన లంబాడాల ఐక్యవేదిక (లైవ్) జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. తెలంగాణలో మణిపూర్ ఘటనలు సృష్టించేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. ఎంపీ స్థాయిలో ఉండి లంబాడాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో లైవ్ మండల ఇన్‌చార్జి పాండు, మంగులాల్, కపీల్, రూప్‌చంద్, బీబీచంద్, రవీందర్, సోమేశ్వర్, రాజేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేందర్ జాదవ్